RNI: TELTEL12215

https://youtube.com/@UstudioTV

https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు

జాతీయ తెలుగు దినపత్రిక

www.prabhathasuryudu.com

WANTED

ప్రభాత సూర్యుడు

www.prabhathasuryudu.com

రిపోర్టర్స్ కావలెను

తెలుగు పత్రికారంగ చరిత్రలో ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి సమకాలీన అంశాలను సంక్షిప్తంగా అందిస్తూ... ప్రజాధరణ పొందుతున్న ప్రభాత సూర్యుడు జాతీయ దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా ఇన్‌ఛార్జీలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.

prabhathasuryuduceditor@gmail.com

https://youtube.com/@UstudioTV

94940 54338

RANGAREDDY, EDITION : 01, VOLUME :163 EDITOR:CHERUKU UPENDAR, DATE : FRIDAY 28 OCTOBER 2023 PAGES:4, RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 163 ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : శనివారం 28 అక్టోబర్ 2023 పేజీలు : 4 వెల : 5/-

# 45 మందితో సెకండ్ లిస్టు



■ పెండింగ్లో ఇంకా 19 స్థానాలు ■ ఒకటి,రెండు రోజుల్లో తుది జాబితా వెలువడే అవకాశం

ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న తెలంగాణ కాంగ్రెస్ అభ్యర్థుల రెండో జాబితాపై నెలకొన్న ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సోనియా గాంధీ, కేసీ వేణుగోపాల్, మురళీధరన్, మాణిక్ రావ్ థాక్రే, రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు. దాదాపు రెండు గంటలపాటు కొనసాగిన సమావేశంలో అత్యంత తర్జన భర్జనల నడుమ కాంగ్రెస్ సెకండ్ లిస్ట్ ఫైనల్ చేసారు. తొలుత 55 మంది అభ్యర్థులతో తొలి జాబితా విడుదల చేసిన సంగతి తెలిసిందే. మిగతా 64 స్థానాలకు కొన్ని రోజులుగా సీఈసీ కసరత్తు చేసింది. కాగా బీజేపీ, బిఆర్ఎస్ ముఖ్య నేతల చేరికలతో తీవ్ర పోటీ నెలకొనింది. ఈ నేపథ్యంలోనే 45 మంది అభ్యర్థులతో కూడిన సెకండ్ లిస్టును శుక్రవారం రాత్రి విడుదల చేసింది. మిగతా 19 స్థానాలను సిపిఐ, సిపిఎం సీట్లతో కలిపి తుది జాబి తాను నామినేషన్ల ప్రక్రియ మొదలయ్యేలోపు విడుదల చేస్తామని ఢిల్లీ వర్గాలు పేర్కొన్నాయి.

- తెలంగాణ బ్యూరో - ప్రభాత సూర్యుడు

## సెకండ్ లిస్ట్ అభ్యర్థులు వీరే..!

### ఆదిలాబాద్

సిర్పూర్ - రావి శ్రీనివాస్


ఆసిఫాబాద్ (ఎస్టీ) - అజ్మీరా శ్యామ్

ఖానాపూర్ (ఎస్టీ) - ఎడమ భొజ్జు

ఆదిలాబాద్ - కంది శ్రీనివాసరెడ్డి

బోథ్ - వెన్నెల అశోక్

ముధోల్ - భోస్లే నారాయణ రావ్ పాటిల్




### ఉమ్మడి నిజామాబాద్

ఎల్లారెడ్డి- కె. మదన్‌మోహన్‌రావు

నిజామాబాద్ రూరల్- రేచులపల్లి భూపతిరెడ్డి




### ఉమ్మడి ఖమ్మం జిల్లా

పినపాక- పాయం వెంకటేశ్వర్లు

ఖమ్మం- తుమ్మల నాగేశ్వరరావు

పాలేరు- పొంగులేటి శ్రీనివాసరెడ్డి






### ఉమ్మడి రంగారెడ్డి జిల్లా

కూకట్‌పల్లి- బండి రమేష్

ఇబ్రహీంపట్నం- మల్‌రెడ్డి రంగారెడ్డి

ఎల్.బి.నగర్- మధుయాష్కీ

మహేశ్వరం- కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

రాజేందర్ నగర్- కస్తూరి నరేందర్

శేరిలింగంపల్లి- వీ. జగదీశ్వర్‌గౌడ్

తాండూరు- బి.మనోహర్‌రెడ్డి




### ఉమ్మడి మహబూబ్‌నగర్

నారాయణ్‌పేట్ - పర్ణిక చిట్టెంరెడ్డి

మహబూబ్‌నగర్- ఎన్నెం శ్రీనివాసరెడ్డి

జడ్చర్ల - జే. అనిరుధ్‌రెడ్డి

దేవరకద్ర - గవినోళ్ల మధుసూదన్‌రెడ్డి

మక్తల్ - వాకిటి శ్రీహరి

వనపర్తి - జి. చిన్నారెడ్డి





### ఉమ్మడి మెదక్ జిల్లా

సిద్ధిపేట- పూజల హరికృష్ణ

నరసాపూర్- ఆవుల రాజిరెడ్డి

దుబ్బాక- చెరుకు శ్రీనివాస్‌రెడ్డి




### పెండింగ్ లోని 19 స్థానాలు

వైరా, కొత్తగుడెం, మిర్యాలగూడ, జుక్కల్,
చెన్నూరు, చార్మినార్, నిజామాబాద్ పటాన్ చెరు, కరీంనగర్, ఇల్లందు,
అర్బన్, కామారెడ్డి, తుంగతుర్తి, డోర్నకల్, సత్తుపల్లి, నారాయణఖేడ్,
సిరిసిల్ల, సూర్యాపేట, బాన్సువాడ, అశ్వారావుపేట.


### ఉమ్మడి కరీంనగర్ జిల్లా

కోరట్ల- జువ్వాది నరసింగరావు

చొప్పదండి- మేడిపల్లి సత్యం

హుజూరాబాద్- వడితల ప్రణవ్

హుస్నాబాద్- పొన్నం ప్రభాకర్





### ఉమ్మడి హైదరాబాద్

అంబర్‌పేట్- రోహిన్ రెడ్డి

ఖైరతాబాద్- పి. విజయారెడ్డి

జూబ్లీహిల్స్- మహ్మద్ అజారుద్దీన్

సికింద్రాబాద్ కంటోన్మెంట్ - జీ.వి. వెన్నెల (గద్దర్ కుమార్తె)




### ఉమ్మడి నల్లగొండ జిల్లా

దేవరకొండ- నేనావత్ బాలూ నాయక్

మునుగోడు- కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

భువనగిరి- కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



### ఉమ్మడి వరంగల్ జిల్లా

జనగాం- కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

పాలకుర్తి- యశశ్వినీ ఎం.


మహబూబాబాద్- డాక్టర్ మురళీనాయక్


పరకాల- రేవూరి ప్రకాశ్‌రెడ్డి

వరంగల్ పడమట- నాయని రాజేందర్‌రెడ్డి

వరంగల్ తూర్పు- కొండా సురేఖ

వర్ధన్నపేట- కే.ఆర్. నాగరాజు







తెలంగాణాలో బీజేపీ అధికారంలోకి వస్తే

# బీసీ నేతను సీఎం చేస్తాం

## కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు

సూర్యాపేట - ప్రభాత సూర్యుడు



తెలంగాణాలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ నేతను సీఎం చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం నాడు సూర్యాపేటలో బీజేపీ ఎన్నికల భారీ బహిరంగ సభ నిర్వహిచింది. ఈ సభలో అమిత్ షా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. "దళితుడిని సీఎం చేస్తామని చెప్పే ధైర్యం కేసీఆర్‌కు ఉందా? బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం. బీజేపీని గెలిపిస్తే బీసీ నేతను సీఎం చేస్తాం. తెలంగాణకు బీఆర్ఎస్, కాంగ్రెస్ చేసిందేమీ లేదు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు కుటుంబ రాజకీయాలే ముఖ్యం. కేటీఆర్‌ను సీఎం చేయడమే కేసీఆర్ లక్ష్యం. రాహుల్‌గాంధీను పీఎం చేయడమే సోనియా లక్ష్యం. బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం" అని అమిత్‌షా తెలిపారు.

# హస్తం గూటికి మాజీలు



న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు : తెలంగాణలో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ మాజీ నేతలు సొంత గూటికి చేరుకుంటున్నారు. రాష్ట్రంలో హస్తం హవా కన్పిస్తుండటంతో తరుణంలో అధికార పార్టీ బీఆర్ఎస్ నుంచి కూడా పలువురు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోగా, ఇతర పార్టీల్లో చేరిన కాంగ్రెస్ నేతలు తిరిగి 'ఘర్ వాపసీ' బాట పట్టారు. మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు, మాజీ ఎమ్మెల్యేలు రాజగోపాల్ రెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డి, శాసన మండలి మాజీ ఉపాధ్యక్షులు నేతి విద్యాసాగర్, మాజీ ఎమ్మెల్సీలకు కపిలవాయి దిలీప్ కుమార్, ఆకుల లలిత, బీఆర్ఎస్ నేతలు సంతోష్ కుమార్, నీలం మధు ముదిరాజ్‌లు కాంగ్రెస్‌లో చేరగా ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వారికి కండువా కప్పి ఆహ్వానించారు. శుక్రవారం ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఇంచార్జ్ మాణిక్ రావ్ ఠాక్రే, సీఎల్పీ నేత భట్టి, ఎంపి కోమటి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాజగోపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తాను తప్పు చేశానని, సరిదిద్దుకునేందుకే తిరిగి కాంగ్రెస్‌లో చేరానని అన్నారు. బీజేపిలోకి వెళ్లినా, తిరిగి కాంగ్రెస్‌లో చేరినా కేసీఆర్‌ను గద్దె దించేందుకే అని తెలిపారు. కేసీఆర్ అవినీతిపై బీజేపీ చర్యలు తీసుకుంటుందనే ఆ పార్టీలో చేరినట్లు చెప్పారు.కానీ ఆ దిశలో చర్యలు లేనందునే ఆ పార్టీని వీడినట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలో హంగ్ వస్తే బీజేపీ, ఎంఐఎం ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌కు మద్దతు ఇస్తారని అన్నారు. తనకు పదవులు ముఖ్యం కాదని, ప్రజల కోసం వంద అడుగులైనా వెనక్కి వేస్తానని చెప్పారు. కాంగ్రెస్ వల్లనే తెలంగాణ ఆకాంక్షలు నెరవేరతాయని, 70 నుంచి 80 స్థానాల్లో పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌ను ఓడించే సత్తా కాంగ్రెస్‌కే ఉంది ప్రస్తుతం బీఆర్ఎస్‌ని ఓడించే పరిస్థితిలో బీజేపీ లేదని, ఆ సత్తా కేవలం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ అన్నారు. కేసీఆర్‌ను ఓడించేందుకే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు చెప్పారు. బండి సంజయ్ తొలగింపు తరువాత బీజేపి బలహీన పడిందన్నారు. 2009లో కేసీఆర్‌ను మొట్ట మొదట విభేదించి బీఆర్ఎస్ నుంచి తాను బయటకి వచ్చానన్నారు. ఆనాడే కేసీఆర్ ఎలాంటి వాడో ప్రజలకు చెప్పానని గుర్తు చేశారు. ఏదీ ఆశించి పార్టీలో చేరలేదని, కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందని ఆకుల లలిత అన్నారు. బీసీ మహిళగా నిజామాబాద్ అర్బన్‌లో పోటీకి తాను సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. నిజామాబాద్ లో గట్టి అభ్యర్థి ఉంటే కాంగ్రెస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# కేసీఆర్ సెంచరీ కొట్టటం ఖాయం

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



శాసనసభకు నిర్వహించబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ రనవుట్.. బీజేపీ డకవుట్ కావటం ఖాయమని రాష్ట్ర మంత్రి తన్నీరు హరీశ్‌రావు హెచ్చరించారు. సీఎం కేసీఆర్ సెంచరీ కొట్టి (వంద సీట్లు గెలవటం) హ్యాట్రిక్ నమోదు చేస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. టీపీసీసీ మాజీ కార్యదర్శి సింగిరెడ్డి సోమశేఖరరెడ్డి, ఆయన భార్య, ఏఎస్‌రావు నగర్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష, చేవెళ్ల రవి కుమార్ (బిత్తిరి సత్తి) తదితరులు శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన సభలో హరీశ్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే మాటలు, ముఠాలు, మంటలంటూ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో బలమైన నాయకత్వం ఉండాలా..? లేక బలహీనమైన నాయకత్వం ఉండాలా..? అని ప్రశ్నించారు. తమ వైపు బలమైన కేసీఆర్ ఉన్నారు..? మరి కాంగ్రెస్, బీజేపీల వైపు ఎవరున్నారంటూ ప్రశ్నించారు. ఎవరెన్ని ట్రిక్కులు వేసినా హ్యాట్రిక్ కొట్టేది మాత్రం కేసీఆరేనని అన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకుపోతోందని చెప్పారు. ఇక్కడ జరిగిన అభివృద్ధిని అగ్ర హీరోలు రజనీకాంత్, సన్నీ డియోల్ ప్రశంసించారని గుర్తు చేశారు.

# వ్యూహాలు మారుస్తున్న గులాబీ బాస్



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు : కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం.. తెలంగాణలో ఆ పార్టీ ఊపునకు ఓ కారణమైంది. కొద్ది రోజుల్లోనే చేరికలు పెరిగి 'హస్తం' పార్టీకి మంచి మైలేజ్ వచ్చింది. కర్ణాటక ఫలితాల వరకూ బీజేపీయే తమ టార్గెట్ అన్న బీఆర్ఎస్‌కు ఆ తర్వాత నుంచి కాంగ్రెస్ ప్రధాన ప్రత్యర్థిగా మారింది. సీఎం మొదలు మంత్రులు, గులాబీ నేతల వరకు అందరికీ ఆ పార్టీనే టార్గెట్‌గా మారింది. కాంగ్రెస్ సిక్స్ గ్యారంటీస్ ప్రకటన తర్వాత ఆ గుబులు మరింతగా పెరిగింది. ఇటీవల స్వయంగా మంత్రి కేటీఆర్ కూడా 'మా ప్రధాన ప్రత్యర్థి కాంగ్రెస్సే' అని స్పష్టం చేశారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మతం పేరుతో విచ్ఛిన్న రాజకీయాలు చేస్తున్నదని, ప్రధాని మోడీ అసమర్థుడని, ప్రభుత్వరంగ సంస్థల్ని ప్రైవేటుపరం చేస్తూ దేశ సంపదను అదానీ లాంటి సన్నిహితులకు కట్టబెడుతున్నారంటూ ఘాటు వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ వైఖరిలో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల తర్వాత మార్పు వచ్చింది. మోడీ ప్లస్ అదానీ కలిసి మోదానీ అని కేటీఆర్ వ్యాఖ్యలు చేసినా ఇప్పుడు బీజేపీ పట్ల 'లైట్ తీసుకో' అనే పాలసీ అమలవుతున్నది. ప్రస్తుత రాష్ట్ర రాజకీయ పరిస్థితుల్లో బీజేపీ ప్రభావం చూపే రాజకీయ ప్రత్యర్థి అనే అభిప్రాయం బీఆర్ఎస్ నేతల్లోనూ లేదు. ఆ పార్టీ అభ్యర్థులు బరిలో ఉన్నా విజయావకాశాలను ప్రభావితం చేసేంత ప్రమాదమేమీ లేదనే భావనతో నేతలు ఉన్నారు.సోనియా ప్రకటించిన సిక్స్ గ్యారంటీస్ ప్రజల్లో విస్తృతంగా వెళ్లాయని, కొత్త కాన్ఫిడెన్సు కలిగించిందని రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ నేతలు ధీమాతో ఉన్నారు. ప్రజల్లో జనరల్‌గానే ఓపెన్ టాక్ జరుగుతున్నదని, ఇది పబ్లిక్ మూడ్‌గా ఎస్టాబ్లిష్ అయిందని, తమ పార్టీ గెలుపునకు ఇవి తారకమంత్రాలుగా పని చేస్తాయన్నది వారి విశ్వాసం. రాహుల్‌గాంధీ ఇటీవల మూడు రోజుల పాటు రాష్ట్రంలో నిర్వహించిన బస్సు యాత్రలోనూ ఈ గ్యారంటీస్ గురించే ప్రజలకు వివరించారు. ఇవి ఎంత లోతుగా ప్రజల్లోకి వెళ్తే అంత ఫలితం వస్తుందనేది కాంగ్రెస్ అభిప్రాయం. దీనికి బలం చేకూర్చే విధంగా కర్ణాటకలో ఇచ్చిన ఫైవ్ గ్యారంటీస్ అమలును జనానికి అర్థం చేయిస్తున్నారు. కాంగ్రెస్‌కు కౌంటర్ ఇవ్వకపోతే గ్రౌండ్‌లో పార్టీ దెబ్బతింటుందన్న ఉద్దేశంతో బీఆర్ఎస్ కౌంటర్ స్ట్రాటెజీ అమలు చేస్తున్నది. 'వారెంటీ లేని పార్టీ ఇచ్చే గ్యారంటీలకు విలువేముంది.. 50 ఏండ్లు రాష్ట్రాన్ని పాలించిన ఆ పార్టీ చిత్తశుద్ధి ప్రజలకు తెలియదా.. ఇంతకాలం ఇలాంటి హామీలు ఎందుకు అమలు చేయలేదు.. మూడు గంటల కరెంటు చాలు అన్న వాళ్లను గెలిపిస్తే రాష్ట్ర ప్రగతి గాడి తప్పుతుంది.. పదేళ్ల పాలనలో కేసీఆర్ మార్గదర్శకత్వంలో అన్ని సెక్షన్ల ప్రజలకు సంక్షేమం అందుతున్నది'.. అనే అంశాలను గులాబీ నేతలు ప్రస్తావిస్తున్నారు. కాంగ్రెస్ ఇచ్చే గ్యారంటీలు అమలు కావు అనడానికి ఇప్పుడు ఆ రాష్ట్రంలో విద్యుత్ కోతలే నిదర్శనమంటూ తాజా పరిస్థితిని స్టేట్‌మెంట్లు, వీడియో రూపంలో సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తున్నది.పదేళ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పట్ల ప్రజల్లో వివిధ కారణాలతో నెలకొన్న యాంటీ ఇన్‌కంబెన్సీ ఏం ముప్పు తెస్తుందోనని బీఆర్ఎస్ గుబులు పడుతున్నది. అనివార్యంగా అది కాంగ్రెస్‌కు అడ్వాంటేజ్‌గా మారుతుందేమోననే అనుమానిస్తున్నది. ఏ పరిస్థితినీ చేజార్చుకోవద్దని భావిస్తున్నది. సొంత పార్టీ బలపడాలంటే ప్రత్యర్థి పార్టీని బలహీనం చేసే పాలసీని ఎంచుకున్నది. బీజేపీకి ఎలాగూ రాష్ట్రంలో రాజకీయంగా పోటీ ఇచ్చేంత సామర్థ్యం లేదన్న అంచనాతో కాంగ్రెస్‌ను తక్కువ అంచనా వేయొద్దని బీఆర్ఎస్ భావిస్తున్నది. గతంలో వంద జాకీలు పెట్టినా లేవదు.. ముసలి పార్టు.. అది కాంగ్రెస్ కాదు.. స్కాంగ్రెస్.. ఇలా అనేక కామెంట్లతో పాటు రాష్ట్ర పార్టీ హెడ్‌గా ఉన్న రేవంత్‌రెడ్డినీ వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తున్నది. ఓటుకు నోటులో అడ్డంగా దొరికిన దొంగ.. ఇప్పుడు టికెట్లను అమ్ముకునేవాడు రేపు అధికారంలోకి వస్తే రాష్ట్రాన్నే అమ్మేస్తాడు.. ఆర్ఎస్ఎస్ మూలాలు ఉన్న వ్యక్తి చివరకు బీజేపీలోకే వెళ్తాడు.. ఇలాంటి కామెంట్లనూ గులాబీ నేతలు ఎంచుకున్నారు. కాంగ్రెస్‌ను ఎంతగా బద్నాం చేయగలిగితే ప్రత్యర్థిగా దాని స్థానాన్ని అంతగా వీక్ చేయొచ్చన్నది గులాబీ పార్టీ వ్యూహం.అధికారంలోకి రాకుండా కాంగ్రెస్‌ను నిలువరించాలన్నది బీఆర్ఎస్ వ్యూహమైతే.. మూడోసారి పవర్‌లోకి రాకుండా కల్వకుంట్ల ఫ్యామిలీని ఇంటికి సాగనంపాలన్నది హస్తం పార్టీ ఆలోచన. ఎన్నికల సర్వే (ఒపీనియన్ పోల్) అంచనా ఫలితాల్లోనూ ఇవి పోటీ పడుతున్నాయి. ప్రజల మైండ్‌ను సెట్ చేయడంలో ఈ ఫలితాలు ప్రభావం చూపుతాయన్న ఉద్దేశంతో రకరకాల ప్రైవేటు సంస్థలను లోపాయకారీగా వాడుకుంటున్నాయి. ఈ రెండు పార్టీల వ్యూహ ప్రతివ్యూహాల్లో ఎవరిది పైచేయి అవుతుంది.. మూడో పార్టీగా ఎన్నికల బరిలో ఉన్న బీజేపీ ఏ మేరకు ఓట్లు చీలుస్తుంది.. అది ఏ పార్టీకి చేటు తెస్తుంది.. ఏ పార్టీకి లబ్ధి చేకూరుస్తుంది.. అన్నది రానున్న కాలంలో తేలనున్నది.

# మాటలు మార్చేటోళ్లకు ఓటేయకండి

## ప్రజా ఆశీర్వాద సభల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



మహబూబాబాద్- ప్రభాత సూర్యుడు : "కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాంరాం.. కైలాసం వైకుంఠపాళి ఆటలో పెద్దపాము మింగినట్టే..! పదవుల కోసం పార్టీలు మారుతున్నారు.. జిల్లాలో నాయకులు డబ్బుల అహంకారంతో మాట్లాడుతున్నారు. కమ్యూనిస్టు ఎమ్మెల్యేల ఏలుబడిలో చైతన్యవంతమైన ప్రాంతం ఇదీ.. మాటలు మార్చేటోళ్లకు ఓట్లేస్తే ప్రజలు ఓడుతారు.. డబ్బు మదంతో ప్రజలను, ప్రజాస్వామ్యాన్నే కొంటామం టున్నారు. తుమ్మల ఎమ్మెల్యేగా ఓడిపోయి ఇంట్లో కూర్చుంటే నేను ఎమ్మెల్సీని చేసి, మంత్రి పదవిచ్చా' అంటూ కాంగ్రెస్ నేతలపై ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు మండిపడ్డారు. ప్రధాని మోడీ స్వరాష్ట్రంలోనూ 24 గంటల కరెంటు లేదని, సాగుకు, పరిశ్రమలకు 24 గంటలపాటు కరెంటునిచ్చేది కేవలం తెలంగాణ రాష్ట్రం మాత్రమేనన్నారు. శుక్రవారం మహబూబాబాద్, వర్ధన్నపేట పాలేరు నియోజకవర్గాల్లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్ పాల్గొని మాట్లాడారు. పాలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యరి కందాల ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కూసుమంచి మండలంలోని జీళ్లచెరువు వద్ద శుక్రవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ ప్రసంగించారు. కందాల ఉపేందర్‌రెడ్డిని అసెంబ్లీ వాకిలి దాటిస్తే పాలేరు నియోజకవర్గం మొత్తానికి దళితబంధు అమలు చేస్తానని హామీ ఇచ్చారు. కోట్లు, నోట్లు పెట్టుకొని వచ్చేటోడు ఏమి చేయడు..? సంక్షేమ, అభివృద్ధి పథకాలు కొనసాగాలంటే బీఆర్ఎస్‌కు ఓటేయాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు కేసీఆర్ విజ్ఞప్తి చేశారు. రైతుబంధు అనే పదాన్ని పుట్టించిందే కేసీఆర్ అన్నారు. ఈ పథకాన్ని వ్యవసాయ నిపుణులు స్వామినాథన్, ఐక్యరాజ్యసమితి ప్రశంసించాయని గుర్తు చేశారు. కానీ రైతుబంధు దుబారా..!, వేస్టు అని మాజీ టీపీసీసీ అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అంటుంటే.. ప్రస్తుత టీపీసీసీ అధ్యక్షులు వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ చాలంటున్నారు.. ఇది కరెక్టేనా అని ప్రశ్నించారు. సీతారామ ప్రాజెక్టు నీళ్లు వస్తే కరువు తొంగిచూడదన్నారు. ఇన్నాళ్లు ఎవరైనా దళితబంధు ఆలోచన చేశారా అని ప్రశ్నించారు. ప్రతి తండాను పంచాయతీని చేయడంతో వాళ్ల తండాల్లో వాళ్లే రాజ్యం చేస్తున్నారని చెప్పారు. గిరిజనులకు పోడుపట్టాలు పంపిణీ చేసి, వాళ్లపై పెట్టిన కేసులు ఎత్తివేశామన్నారు. అలాంటిది కాంగ్రెస్ నాయకులు రూ.వెయ్యి ఇచ్చి, గుడుంబా పోస్తే లంబాడోళ్లు ఓట్లు వేస్తారని గిరిజనులను చులకన చేసి మాట్లాడు తున్నారన్నారు. గత రెండు పర్యాయాలు ఖమ్మం జిల్లా ప్రాతినిధ్యం లేకుండానే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని, ఈసారి అలాకాకుండా బీఆర్ఎస్ అన్ని స్థానాల్లో గెలిచేలా కృషి చేయాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. ఇంటి మనిషిలా మీలో ఒక్కడిగా ఉన్న కందాల ఉపేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. సభలో బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నేత నామ నాగేశ్వరరావు, మంత్రి పువ్వాడ అజరుకుమార్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు తాతా మధుసూదన్, దేశపతి శ్రీనివాస్, మధుసూదనాచారి, వైరా బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్, ఎమ్మెల్యే రాములునాయక్ తదితరులు పాల్గొన్నారు. హన్మకొండ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం కాజీపేట మండలం భట్టుపల్లి గ్రామంలో జరిగిన 'ప్రజా ఆశీర్వాద సభ'లో సీఎం మాట్లాడారు. 24 గంటల కరెంటు కావాలన్నవాళ్లు చేతులు ఎత్తాలని ప్రజలకు చెప్పిన సీఎం.. కెమెరాలన్నింటినీ ఆ చేతుల వైపు తిప్పాలని కోరారు. రాష్ట్రంలో అధికారం కోసమే కాంగ్రెస్ నేతలు ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ పాలనలో వర్ధన్నపేటలో ఎస్సారెస్పీ కాలువల్లో చెట్లు మొలిచి అధ్వాన్నంగా ఉండేవని, ఇప్పుడు ఐనవోలు, హసన్‌పర్తి మండలాలకు దేవాదుల ప్రాజెక్టు నీరు తీసుకొచ్చామని తెలిపారు. రింగ్ రోడ్డు కోసం ల్యాండ్ పూలింగ్ అంటూ దుష్ప్రచారం చేస్తున్నారని, అరూరి రమేష్‌ను నేరుగా ఓడించడం చేతకాని వాళ్లు చేస్తున్న పనని, ల్యాండ్ పూలింగ్ ఏమి ఉండదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఫింఛన్‌ను మార్చి నెల అనంతరం సంవత్సరానికి రూ.500ల చొప్పున పెంచుతూ రూ.5,016కు పెంచుతామన్నారు. వచ్చే మార్చి తరువాత రేషన్‌కార్డులకు సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తామన్నారు. రాష్ట్రంలో 93 లక్షల కుటుంబాలకు బీమా సౌకర్యం కల్పిస్తామన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో ఉన్న 42 విలీన గ్రామాల్లో సాదాబైనామాలను రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఎన్నికల అనంతరం ఇస్తామని హామీనిచ్చారు. రైతు, సంక్షేమ రాజ్యాంగా రాష్ట్రాన్ని తీర్చి దిద్దుకున్నామన్నారు. మంత్రి దయాకర్‌రావు, మాజీ మంత్రి కడియం శ్రీహరిలది కూడా వర్ధన్నపేట నియోజకవర్గమేనని, వారిద్దరి ఆశీస్సులు అరూరి రమేష్‌కు ఉన్నాయన్నారు. కాగా, సీఎం కేసీఆర్ ప్రసంగం సభికులను ఆకట్టుకోలేకపోవడంతో ప్రజలు తిరిగి వెళ్లిపోవడం గమనార్హం. దాంతో సభ 15 నిమిషాల్లోనే ముగించారు. మహబూబాబాద్ జిల్లాలోని తొర్రూరు రహదారిలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆశీర్వాద సభలో సీఎం మాట్లాడుతూ.. ధరణి, రైతుబంధు వద్దంటున్న ఆ నలుగురు రాహుల్‌గాంధీ, ఉత్తమ కుమార్ రెడ్డి, రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్కలను బంగాళాఖాతంలో కలిపేయాలన్నారు. ఎవరో వచ్చారని ఏదో చెప్పారని, లీడర్ చెప్పారని, బామ్మర్ది చెప్పాడని ఓటు వేయ వద్దని, గాబరా పడొద్దని, గోల్‌మాల్ కావొద్దని ఆలోచించి ఓటు వేయండని, తెలంగాణను దళార్లపాలు పైరవీకార్ల పాలు చేయొద్దని, పనిచేసే ప్రభుత్వానికి పట్టంకట్టాలని కోరారు. రైతుబంధు 4000తో స్టార్ట్ చేసి భవిష్యత్తులో 16,000 ఇవ్వడానికి ప్రణాళిక సిద్ధం చేశారని అన్నారు. సభలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, రాష్ట్ర గిరిజన సంక్షేమం, మహిళా, శిశుసంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ఛీఫ్ విప్ దాస్యం వినరుభాస్కర్, శాసనమండలి డిప్యూటీ చైర్మెన్ డాక్టర్ బండా ప్రకాశ్, మేయర్ గుండు సుధారాణి, వరంగల్ ఎంపీ దయాకర్, ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, బస్వరాజ్ సారయ్య, ఎమ్మెల్యే నరేందర్, డీసీసీబీ చైర్మెన్ మార్నేని రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

### కేసీఆర్ సభకు వెళ్తుండగా ట్రాక్టర్ బోల్తా మహిళా మృతి.. 10మందికిపైగా గాయాలు

ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు వస్తున్న ట్రాక్టర్ బోల్తా పడి ఒక మహిళ మృతి చెందగా 10 మందికి పైగా గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గైగొల్లపల్లి గ్రామానికి చెందిన 20 మంది కేసీఆర్ సభకు ట్రాక్టర్‌పై బయలుదేరగా మార్గమధ్యలో ప్రమాదవశాత్తు అదుపుతప్పి మండలంలోని నాన్ తండా దగ్గర రోడ్డు పక్కన ఉన్న వరి పొలంలో బోల్తా పడింది. ట్రాక్టర్ ట్రక్కు తిరగలపడటంతో వరి పొలంలో జనం కూరుకుపోయారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు ట్రాక్టర్‌ను వెంటనే పైకి లేపి జనాలను బురదలో నుంచి ఒడ్డుకు తీసుకువచ్చారు. అల్లి అనసూర్య (55) అక్కడికక్కడే మృతి చెందింది. సుమారు 10 మందికి కాళ్లకు, చేతులకు తీవ్రగాయాలయ్యాయి. వీరిని స్థానికులు 108 ద్వారా ఖమ్మం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

## సంపాదకీయం

# సంక్షేమ పథకాలపైనే ఆశలు

అధిక ధరల ధాటికి ప్రజానీకం విలవిలలాడటం సహజం. కొన్ని సంవత్సరాలుగా దేశ ప్రజలు ఎదుర్కొంటున్న దుస్థితి ఇది. అయితే, అధిక ధరల అంశంపై ఎన్నికల వేళ ప్రజానీకం ఎలా స్పందిస్తారన్నదే ఆసక్తిదాయకం. ఈ ఏడాది మే నెలలో జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు అధిక ధరల అంశం కూడా కారణమన్న సంగతి తెలిసిందే. గ్యాస్ సిలిండర్ ధర ఆ రాష్ట్ర ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపింది. ఇదొక్కటే కాదు, దేశ చరిత్రలో ఇటువంటి ఉదాహరణలు చాలానే ఉన్నాయి. ఉల్లిపాయ ధరలు చుక్కలు దాటడంతో 1998 ఎన్నికల్లో అప్పటి బిజెపి ప్రభుత్వం గద్దెదిగాల్సి వచ్చింది. తాజాగా ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలు జరుగుతుండటంతో ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్న ద్రవ్యోల్బణం అంశం మరోసారి చర్చనీయాంశంగా మారింది.అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తెలంగాణ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీసగఢ్, మిజోరంలలో ఒక్కో రాష్ట్రంలో ఒక్కో రకంగా ద్రవ్యోల్బణం ఉంది. కేంద్ర ప్రభుత్వ విధానాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న విధానాలు కూడా దీనికి కారణం. సెప్టెంబరు నెల గణాంకాల ప్రకారం చత్తీస్‌గఢ్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 1.98 శాతంగా నమోదైంది. ఎన్నికలు జరగనున్న ఐదు రాష్ట్రాల్లో ఇదే అత్యల్పం. మధ్యప్రదేశ్‌లో 3.67 శాతంగా తెలంగాణలో 5.97 శాతంగా, రాజస్థాన్‌లో 6.53 శాతంగా ద్రవ్యోల్బణం నమోదైంది. మిజోరం గణాంకాలు అందుబాటులో లేవు. ఇండియన్ కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ (సిపిఐ) ఆధారిత గణాంకాల ప్రకారం దేశ వ్యాప్తంగా ద్రవ్యోల్బణం 5.02 శాతానికి తగ్గింది. ఇటీవల కాలంలో ఇలా ద్రవ్యోల్బణం తగ్గడం ఇది వరుసగా రెండవసారి. కొన్ని నెలల క్రితం వరకు చుక్కలు దాటి పరుగులు తీసిన ఆహార ధాన్యాల ధరలు కొద్ది మేరకు తగ్గుముఖం పట్టడం దీనికి ఒక కారణం. అయినా, ఎన్నికలు జరుగుతున్న తెలంగాణ, రాజస్థాన్‌లలో ద్రవ్యోల్బణం దేశవ్యాప్త సగటుకన్నా ఎక్కువగానే నమోదుకావడం గమనార్హం.వినియోగ విధానాలను బట్టి ద్రవ్యోల్బణం ఒక్కో రాష్ట్రంలో ఒక్కో రకంగా నమోదవుతుంది. రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు, సరుకుల సరఫరా, డిమాండ్, మౌలిక సదుపాయాలు తదితర అంశాలు కూడా దీనిలో కీలకం. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా తక్కువ ధరకు సరుకులు సరఫరా చేసే రాష్ట్రాల్లోనూ ద్రవ్యోల్బణం తక్కువగానే నమోదు అవుతుంది. ధరలు ఎక్కువగా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అధిక సబ్సిడీలను ఇస్తే ప్రజలకు ఆ మేరకు ఉపశమనం లభిస్తుంది. అందువల్ల ఆ రాష్ట్రంలో ద్రవ్యోల్బణం తక్కువగానే నమోదవుతుంది. అధిక సబ్సిడీలు ఇచ్చే రాష్ట్రాల్లో తక్కువ ద్రవ్యోల్బణం తక్కువగా ఉండటానికి ఇదే కారణం. పెట్రోలియం ఉత్పత్తులపై అధిక పన్నులు విధించే రాష్ట్రాల్లో ద్రవ్యోల్బణం ఎక్కువగా ఉంటుంది. సరుకుల రవాణాతోపాటు, ప్రజా రవాణా వ్యవస్థ కూడా పెట్రో ధరలతో ముడిపడి ఉండటమే దీనికి కారణం.తాజాగా ఎన్నికలు జరుగుతున్న ఐదు రాష్ట్రాల్లో రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాల్లోనే అధిక ద్రవ్యోల్బణం నమోదైంది. రాజస్థాన్‌లో 6.53 శాతం, తెలంగాణలో 5.97 శాతంగా సెప్టెంబరు నెలలో ద్రవ్యోల్బణం ఉంది. ఈ రెండు రాష్ట్రాల ఆదాయంలో వ్యవసాయ ఉత్పత్తులే కీలకం కావడం గమనార్హం. అయినప్పటికీ పప్పు ధాన్యాలను ఇతర రాష్ట్రాల నుండి అధిక ధరలకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి రెండు రాష్ట్రాల్లోనూ నెలకొంది. దీనితో పాటు పెట్రో ఉత్పత్తులపై ఈ రెండు రాష్ట్రాలు అధిక పన్నులు వసూలు చేయడంతో రవాణా భారంగా మారింది. ఫలితంగా ద్రవ్యోల్బణం భారీగా పెరిగింది.కులం, మతం, అధికార పార్టీపై వ్యతిరేకత, నగదు పంపిణీ వంటి అంశాలు కూడా ఓటర్లను ప్రభావితం చేస్తున్నప్పటికీ అధిక ధరల ప్రభావం కూడా ఎన్నికల ఫలితాలపై గణనీయంగా ఉంటోంది. దీనిని దృష్టిలో ఉంచుకునే కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఉచిత బియ్యం, ఉచిత విద్యుత్, మహిళలకు నెలవారి ఆర్థిక సాయం వంటి పథకాలను ప్రకటించింది. ఎన్నికల్లో ఆ పార్టీ సాధించిన విజయం వెనుక ఈ పథకాల ప్రభావం గణనీయంగా ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకునే తాజాగా జరుగుతున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల్లోనూ బరిలో ఉన్న పార్టీలు పోటాపోటీగా పథకాలను ప్రకటిస్తున్నాయి. ఓటర్లు ఎటువైపు మొగ్గుతారో వేచి చూడాల్సి ఉంది. నెలకొంది. దీనితో పాటు పెట్రో ఉత్పత్తులపై ఈ రెండు రాష్ట్రాలు అధిక పన్నులు వసూలు చేయడంతో రవాణా భారంగా మారింది. ఫలితంగా ద్రవ్యోల్బణం భారీగా పెరిగింది.

## కాంగ్రెస్ గ్యారంటీలను ప్రజలు నమ్మడం లేదు

కొడంగల్ ప్రభాత సూర్యుడు : కొడంగల్‌లో మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. కొడంగల్ లో ప్రలోభాలపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తాం. ప్రజలను, ప్రజా ప్రతినిధులను ప్రలోభ పెడితే... భయభ్రాంతులకు గురి చేస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు. ఎన్నికలు డబ్బుతో కొనాలని వచ్చే కాంగ్రెస్ నేతలను ప్రజలునమ్మరు. ఓటమి భయంతో ప్రలోభాలకు గురి చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. అభివృద్ధి కావాలా, డబ్బు కావాలా అని ప్రజా ప్రతినిధులు ప్రజలు నిలదీయాలి. వచ్చేది టిఆర్ఎస్ ప్రభుత్వమే సీఎం గా కేసీఆర్, ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి మారోమారు గెలుపు తథ్యం. కొడంగల్లో ఎప్పుడూ లేని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గత తొమ్మిదేళ్లలో నిర్వహించాం. మేనిఫెస్టోలో ఉన్న రైతుబంధు, ప్రతి కుటుంబానికి బీమా సదుపాయం లాంటివి దేశంలో ఎక్కడ లేవు. న్యాయంగా ఎన్నికలలో పోటీచేసి గెలవాలి తప్ప ప్రజలకు ప్రలోభ పెట్టరాదు. బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్లకు డబ్బులను ఎరచూపి తీరా. పట్టుబడి.... దొంగ మరొకరిని దొంగ అన్నట్టు మా పార్టీ నేతలపై ఆరోపణలు చేస్తున్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలను సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న ఆరు గ్యారెంటీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. కాంగ్రెస్ ను నమ్మితే కర్ణాటక రాష్ట్రంలో ప్రజలను నట్టేట ముంచినారు అని తెలంగాణ సమాజం గమనిస్తుంది.తెలంగాణలో కాంగ్రెస్ను ప్రజలు నమ్మరని అయన అన్నారు.

## కాంగ్రెస్ జాబితాపై రేణుకా చౌదరి కినక



హైదరాబాద్ ప్రభాత సూర్యుడు : మాజీ మంత్రి రేణుక చౌదరి కాంగ్రెస్ టికెట్ల కేటాయింపు పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసారు. సామాజిక న్యాయం జరగలేదని, బయటనుంచి వచ్చిన వారికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని ఆరోపించారు. మొదటి జాబితాపై అసంతృప్తితో ఉన్నట్టు వెల్లడించారు. డబ్బున్న వాళ్లకు కాదు, దమ్మున్నవారికి టికెట్లు ఇవ్వాలని ఆమె అన్నారు.

# నవంబర్ 14 లోపు ఇంటర్ ఫీజు చెల్లించాలి

హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు

తెలంగాణ ఇంటర్ పరీక్షల ఫీజు గడువు తేదీలను విడుదల చేసింది ఇంటర్ బోర్డు. నవంబర్ 14వ తేదీ వరకు ఫీజు గడువును నిర్ణయించింది. రూ.100 జరిమానాతో నవంబర్ 16వ తేదీ నుంచి 23 వ తేదీ వరకు చెల్లించవచ్చని పేర్కొంది. రూ.500 ఫైన్ తో నవంబర్ 25 వ తేదీ నుంచి డిసెంబర్ 4వ తేదీ వరకు.. రూ.1000 జరిమానాతో డిసెంబర్ 6వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ఫీజు కట్టవచ్చని వెల్లడించింది. రూ.2 వేల జరిమానాతో డిసెంబర్ 15వ తేదీ నుంచి డిసెంబర్ 20వ తేదీ వరకు ఫీజు చెల్లించే అవకాశం ఉంటుందని ఇంటర్ బోర్డు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. మొదటి సంవత్సరం విద్యార్థులు(రెగ్యూలర్) రూ. 510, ఒకేషనల్ రెగ్యులర్ విద్యార్థులు రూ. 730, రెండో ఏడాది ఆర్ట్స్ విద్యార్థులు రూ. 510, సైన్స్, ఒకేషనల్ విద్యార్థులు రూ. 730 చొప్పున ఫీజు చెల్లించాలని వెల్లడించింది.తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు మరో నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే పరీక్షలతో పాటు సిలబస్ కు సంబంధించి పలు మార్పులు తీసుకొచ్చిన బోర్డు?. తాజాగా ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు నిర్వహించే ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్ పరీక్షను తొలగించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు నుంచి ఆదేశాలు వెలువడ్డాయి. ఫలితంగా ఇంటర్ తొలి సంవత్సరం విద్యార్థులు ఇకపై ఒక ఇంటర్నల్ పరీక్షను మాత్రమే రాయాల్సి ఉంటుంది.గతంలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు రెండు ఇంటర్నల్స్ పరీక్షలు రాయాల్సి ఉండేది. ఇందులో ఒకటి ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్ ఉండగా? మరోకటి ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ పేపర్ ఉండేది. అయితే ఈ ఏడాది నుంచే ఇంగ్లీష్ ప్రాక్టికల్స్ ను తీసుకొచ్చారు. దీంతో ఒక ఇంటర్నల్ పేపర్ ను తొలగించాలని బోర్డు నిర్ణయం తీసుకుంది. ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పాఠ్యాంశాలను లాంగ్వేజెస్ సబ్జెక్టుల్లో విలీనం చేయడంతో ఈ పరీక్షను రద్దు చేస్తున్నట్టు ఇంటర్ బోర్డు వెల్లడించింది. ఇక ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్షను యథాతథంగా ఉంటుందని ఇంటర్ బోర్డు స్పష్టం చేసింది. వంద మార్కులకు నిర్వహించే ఈ పరీక్ష కేవలం క్వాలిఫైయింగ్ పేపర్ మాత్రమే. ఈ మార్కులను రెగ్యులర్ మార్కుల్లో కలపరు.ఇక ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఇంగ్లీష్ లో ప్రాక్టికల్స్ ఉండనున్నాయి. మొత్తం 100 మార్కులకు ఎగ్జామ్ ఉండగా?. 80 మార్కులకు థియరీ, 20 మార్కులు ప్రాక్టికల్స్ కు ఉంటాయి. విద్యార్థులు రికార్డు కూడా రాయాల్సి ఉంటుంది. అంతర్జాతీయంగా ఇంగ్లీష్ కు అత్యధిక ప్రాధాన్యత ఉంటుంది. ప్రైవేటు రంగాల్లో అవకాశాలు రావాలంటే ఇంగ్లీష్ రావాల్సిందే. విషయంపై అవగాహన ఉన్న... ఇంగ్లీష్ రాకపోవటంతో చాలా మందికి అవకాశాలు రావటం లేదు. ఈ నేపథ్యంలో ఇంటర్ స్థాయిలోనే ప్రాక్టికల్స్ దిశగా విద్యార్థులను అడుగులు వేసేలా ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకుంది. నూతన విధానం ప్రకారం ఇంటర్ ఇంగ్లీష్ సబ్జెక్టుకు ల్యాబ్ వర్క్ తప్పనిసరి కానున్నది. ఫలితంగా అన్ని కాలేజీల్లో ఆంగ్ల ల్యాబ్‌లు ఏర్పాటు కానున్నాయి. ఇప్పటికే ఈ విధానం ఇంజినీరింగ్ కాలేజీల్లో అమలవుతోంది. ప్రయోగ పరీక్షల్లో భాగంగా తరగతి గదిలో విద్యార్థులతో ఆంగ్లంలో మాట్లాడిస్తారు. ఈ ప్రాక్టికల్స్ లో ప్రధానంగా వినడం, మాట్లాడటం, చదవడం, రాయడం వంటి భాషా నైపుణ్యాలను పెంచుకోనేలా సాధన చేయిస్తారు. మాట్లాడినవి రికార్డు చేయటం వంటివి చేస్తారు. భాషా సామర్థ్యాన్ని పరీక్షించుకునే అవకాశం ఉంటుంది.

# తెలంగాణకు కాంగ్రెస్ నేతల క్యూ

హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు

అభ్యర్థుల ఎంపికలో ఆలస్యం జరుగుతున్నా... ఎన్నికల ప్రచారంలో మాత్రం కాంగ్రెస్ దూకుడు పెంచుతోంది... కాంగ్రెస్ హైకమాండ్ తెలంగాణ ఎన్నికలపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది.. ఆ క్రమంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీలు మరోసారి తెలంగాణ పర్యటనకు విచ్చేయనున్నారు ... రాష్ట్రంలో ఇప్పటికే ఒక విడత బస్సు యాత్ర పూర్తి చేసిన రాహుల్.. రెండో విడత బస్సు యాత్రకు రెడీ అయ్యారు.. మరోవైపు పాలమూరు ప్రజాభేరి సభకు ప్రియాంకగాంధీ హాజరుకానున్నారు.. సంబంధిత ఏర్పాట్లలో టీపీసీసీ నేతలు బీజీ అయిపోయారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి తెలంగాణ పర్యటనకు రానున్నారు ... రెండో విడత బస్సు యాత్రను ఆయన వచ్చే నెల మొదటి వారంలో ప్రారంభిస్తారని గాంధీభవన్ వర్గాలు వెల్లడించాయి ... అయితే రాహుల్‌గాంధీ ఎక్కడ పాల్గొంటారనేది ఖరారు కావాల్సి ఉందంటున్నారు ... మొదటి విడత బస్సు యాత్రలో భాగంగా మూడు రోజులపాటు ఉత్తర తెలంగాణలోని 8 నియోజకవర్గాల్లో పర్యటించిన రాహుల్ ఈసారి దక్షిణ తెలంగాణలో పర్యటించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఇక, ప్రియాంకాగాంధీ ఈనెల 31న కొల్లాపూర్‌లో జరిగే పాలమూరు ప్రజాభేరి సభకు హాజరు కానున్నారు ... ఆ రోజు సాయంత్రం శంషాబాద్ విమానాశ్రయానికి రానున్న ఆమె అక్కడి నుంచి నేరుగా వెళ్లి కొల్లాపూర్ సభలో పాల్గొంటారని పార్టీ నేతలు వెల్లడించారు ... మాజీ మంత్రి జూపల్లి పార్టీలో చేరిక సందర్భంలోనే ప్రియాంకా గాందీతో కొల్లాపూర్‌లో సభ ఏర్పాటు చేయించాలని భావించినా ...అ ప్పుడు సాధ్యం కాకపోవడంతో ఇప్పుడు ఆమెతో సభ నిర్వహించాలని పార్టీ నిర్ణయించింది . మరోవైపు రాష్ట్ర నేతలు మొదటి విడత బస్సు యాత్ర షురూ చేయనున్నారు. రెండు రోజుల పాటు మాణిక్‌రావ్ ఠాక్రే, రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి, వీహెచ్‌తోపాటు మొత్తం 10 మంది నాయకులు రోజుకు రెండు నియోజకవర్గాల చొప్పున 40 నియోజకవర్గాల్లో పర్యటించేలా షెడ్యూల్ తయారు చేస్తున్నారు ... ఈ రెండు రోజులపాటు ఆయా నియోజకవర్గాల్లో గడప గడపకూ వెళ్లి ఆరు గ్యారంటీ పథకాల కార్డులను పంపిణీ చేయడంతోపాటు స్థానికంగా ఏర్పాటు చేసే సభల్లో కూడా నేతలు పాల్గొననున్నారు. స్పాట్ పార్టీ అభ్యర్థుల ఖరారు కోసం ఢిల్లీలో కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశమవుతోందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్ చెప్పారు.

అభ్యర్థుల ఎంపికలో అధిష్టానమే నిర్ణయం తీసుకుంటుందని, సీఈసీ నిర్ణయమే ఫైనల్ అని ఆయన వెల్లడించారు.. ఆదిలాబాద్, నిజామాబాద్, మహబూబ్‌నగర్ అసెంబ్లీ స్థానాలను మైనార్టీ నేతలు అడుగుతున్నారని, పార్టీ కూడా మైనార్టీలకు న్యాయం చేస్తుందంటున్నారు.... వాస్తవానికి మహేశ్‌కుమార్‌గౌడ్ నిజామాబాద్ అర్బన్ స్థానాన్ని ఆశిస్తున్నారు .. రాష్ట్ర నాయకత్వం ఆయనకు టికెట్ ఇచ్చేందుకు సానుకూలంగానే ఉన్నా ఆయనకు మైనార్టీ సెగ తప్పదంటున్నారు ... మరోవైపు ఇదే స్థానం తనకు కేటాయించాలని మాజీ పీసీసీ అధ్యక్షుడు డి.శ్రీనివాస్ తనయుడు ధర్మపురి సంజయ్ కూడా గట్టిగా పట్టుపడుతున్నాడు

### అధికారమే లక్ష్యంగా కమలం..

## బీజేపీ జనగర్జన సభలో అమిత్ షా..



సూర్యాపేట - ప్రభాత సూర్యుడు :తెలంగాణలో అధికారమే లక్ష్యంగా కమలం పార్టీ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే పలుమార్లు తెలంగాణలో పర్యటించిన భారతీయ జనతా పార్టీ అగ్రనేతలు.. ఇప్పుడు రెండో దశ ప్రచారం మొదలు పెట్టబోతున్నారు. శుక్రవారం సూర్యాపేట సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పాల్గొంటారు. అయితే.. ఫస్ట్ లిస్ట్ రిలీజ్‌తో అసంతృప్తి గురైన నేతలతో అమిత్ షా మాట్లాడతారా లేదా అన్నది ఆసక్తిగా మారుతోంది.తెలంగాణలో అధికారమే లక్ష్యంగా కమలం పార్టీ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే పలుమార్లు తెలంగాణలో పర్యటించిన భారతీయ జనతా పార్టీ అగ్రనేతలు.. ఇప్పుడు రెండో దశ ప్రచారం మొదలు పెట్టబోతున్నారు. శుక్రవారం సూర్యాపేట సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పాల్గొంటారు. అయితే.. ఫస్ట్ లిస్ట్ రిలీజ్‌తో అసంతృప్తి గురైన నేతలతో అమిత్ షా మాట్లాడతారా లేదా అన్నది ఆసక్తిగా మారుతోంది. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు సూర్యాపేట బీజేపీ ఎన్నికల ప్రచార బహిరంగ సభ జరగనుంది.

## ఎవరు ఎవరిని మోసం చేశారు

**- ఓడిపోయి ఇంట్లో ఉంటే మంత్రి పదవి ఇచ్చి, ఎమ్మెల్సీని చేశా..**

వరంగల్ ప్రభాత సూర్యుడు :

మిత్రుడు తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మంలో ఓడిపోయి ఇంట్లో ఉంటే మంత్రి పదవి ఇచ్చి, ఎమ్మెల్సీ ఇచ్చి, పాలేరులో ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఖమ్మంలో నువ్వు పార్టీకి చేసింది గుండు సున్నా. పైగా నేను మోసం చేశాను అని చెప్పుకుంటున్నాడు. ఎమ్మెల్యే చేసి ఐదేండ్లు ఖమ్మం జిల్లా మీద ఏకఛత్రాధిపత్యం ఇస్తే, ఒక్క సీటు రాకుండా చేశారని తుమ్మలపై కేసీఆర్ నిప్పులు చెరిగారు. పొంగులేటి, తుమ్మల డబ్బు అహంకారంతో మాట్లాడుతున్నారని కేసీఆర్ మండిపడ్డారు. పాలేరు సభలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుపై సీఎం కేసీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తుమ్మల ఓడిపోయి మూలకు కూర్చుంటే.. పిలిచి మంత్రిని చేశానన్నారు కేసీఆర్. ఎమ్మెల్యే చేసి ఐదేండ్లు ఖమ్మం జిల్లా మీద ఏకఛత్రాధిపత్యం ఇస్తే, ఒక్క సీటు రాకుండా చేశారని తుమ్మలపై కేసీఆర్ నిప్పులు చెరిగారు. పొంగులేటి, తుమ్మల డబ్బు అహంకారంతో మాట్లాడుతున్నారని కేసీఆర్ మండిపడ్డారు. పదవుల కోసం పార్టీలు మారే మన మధ్యే ఉన్నారని.. వాళ్ల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. డబ్బు, అహంకారంతో వచ్చే వాళ్లకు అవకాశం ఇవ్వకూడదన్నారు. మద్యం, డబ్బుతో వచ్చే వారికి ఓటు వేయకుండా.. పార్టీల వైఖరిని పరిశీలించి ఓటు వేయాలని కేసీఆర్ సూచించారు.

## పొత్తులు- సీట్లు కసరత్తు

హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు

తెలంగాణలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఓ వైపు అభ్యర్థుల జాబితాలు రిలీజ్ చేస్తూనే..కలిసి వచ్చే వారితో పొత్తుల కోసం ప్రయత్నిస్తున్నాయి ప్రధాన పార్టీలు. ఈ క్రమంలోనే.. ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉన్న బీజేపీ, జనసేన.. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ దగ్గరయ్యాయి. కలిసి పోటీ చేయాలని రెండు పార్టీలు నిర్ణయించుకున్నాయి. నిన్న ఢిల్లీ వేదికగా కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్ భేటీ అయ్యారు.

తెలంగాణలో బీజేపీ-జనసేన పొత్తు, సీట్ల సర్దుబాటుపై అమిత్ షాతో చర్చించారు. పవన్ కల్యాణ్ వెంట తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్‌రెడ్డి, జనసేన ఖంఅ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ఉన్నారు. ఇప్పటికే.. కిషన్‌రెడ్డి, లక్ష్మణ్.. పవన్ కల్యాణ్‌ను కలిసి తెలంగాణలో బీజేపీకి మద్దతివ్వాలని కోరారు.బీజేపీ-జనసేన పార్టీ కలిసి పోటీ చేయాలని ఓ నిర్ణయానికి రావడంతో సీట్ల సర్దుబాటుపై ఇవాళ హైదరాబాద్‌లో ఇరుపార్టీల నేతలు సమావేశమై చర్చించే అవకాశం ఉంది. ఈ లోపు సీట్ల సర్దుబాటుపై ఒక అవగాహనకు రావాలని వారికి అమిత్‌షా సూచించినట్లు తెలుస్తోంది. పార్టీలో చర్చించుకొని ఎవరెక్కడ పోటీ చేయాలనుకుంటున్న దానిపై రేపు అమిత్‌షా భేటీలో పార్టీ నేతలు స్పష్టం చేయనున్నారు.తెలంగాణ ఎన్నికల్లో జనసేన గ్రేటర్ హైదరాబాద్, ఆంధ్రా సరిహద్దు నియోజకవర్గాలపై దృష్టి సారించింది. గ్రేటర్ హైదరాబాద్‌లో ప్రధానంగా కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, ఎల్బీనగర్, ఉమ్మడి మహబూబ్‌నగర్, ఖమ్మం, నల్లగొండజిల్లాలో సీట్లు అడుగుతోంది జనసేన పార్టీ. మొత్తం 32 సీట్లు కావాలని కోరుతోంది. కనీసం 20 సీట్లకు పట్టుబట్టే అవకాశం ఉంది. అయితే ఆయా నియోజకవర్గాల్లో ఇరుపార్టీల ప్రాబల్యం ఆధారంగా కొన్ని సీట్లు కేటాయిస్తామని బీజేపీ చెబుతోంది. జనసేన అడుగుతున్న 32 సీట్లలో ఇప్పటికే 10 మంది అభ్యర్థులను బీజేపీ ప్రకటించింది. మొత్తానికి జనసేన ఎన్ని సీట్లు అడిగినా..బీజేపీ ఐదారు సీట్లకు మించి వదిలేందుకు సుముఖంగా లేదని తెలుస్తోంది.తెలంగాణలో జనసేన పార్టీ బలంగా ఉన్న స్థానాల్లో పవన్ కల్యాణ్ వారాహి యాత్ర చేపట్టనున్నారు. గ్రేటర్ హైదరాబాద్, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో, నల్గొండ జిల్లాల్లో యాత్ర కొనసాగుతుందని ఆ పార్టీ తెలంగాణ నేతలు తెలిపారు. పార్టీ క్యాడర్ బలంగా ఉన్న 32 నియోజకవర్గాల మీదుగా వారాహి యాత్ర కొనసాగుతుందన్నారు.

## మహబూబ్ నగర్ అసెంబ్లీ స్థానానికి బీజేపి అభ్యర్దిగా మిథున్ రెడ్డి



హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు:

కేవలం ఒకే ఒక్క పేరుతో బీజేపీ రెండో జాబితా విడుదల చేసింది. మహబూబ్ నగర్ అసెంబ్లీ స్థానం నుంచి ఏపీ మిథున్ కుమార్ రెడ్డి ని బీజేపీ హై కమాండ్ శుక్రవారం ప్రకటించింది.

# తెలంగాణ ఆచరిస్తది దేశం అనుసరిస్తది

**మంత్రి హరీష్ రావు ,మంచిరెడ్డి కిషన్ రెడ్డి**




ఇబ్రహీం పట్నం – ప్రభాత సూర్యుడు : ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని బిఎంఆర్ సార్థ కన్వెన్షన్ హాల్ మన్నెగూడ లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీ నాయకుల సమావేశానికి ముఖ్య అతిథులుగా మంత్రి తన్నీరు హరీష్ రావు హాజరైనారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి పథంలో ఉంది. భవిష్యత్తు ఇబ్రహీంపట్నం మీదనే ఉంది . ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు ఉన్నాయి. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సహకారంతో కంపెనీలు మెడికల్ కాలేజీలు రాబోతున్నాయి . ఈసారి మంచిరెడ్డి కిషన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను పథకాలను కల్యాణ లక్ష్మి, సాది ముబారక్ , రైతు బీమా, ఆసరా పింఛన్లు అమ్మ ఒడి, కెసిఆర్ కిట్టు ఇవన్నీ ఇంటింటికి ప్రచారం చేస్తూ ప్రజలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు.సీఎం కేసీఆర్ ఎస్సీ ఎస్టీలకు అసైన్ భూములకు పట్టాలు ఇస్తారని అన్నారు. కొంతమంది అమ్ముడుపోవచ్చు కొంతమంది డబ్బులకు అమ్ముడుపోవచ్చు కానీ తెలంగాణ ప్రజలు అమ్ముడుపోరని ప్రజలు అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు పనిచేసే ప్రభుత్వాన్ని కోరుకుంటారు. ప్రభుత్వాన్ని ప్రజలందరూ గమనించాలి. కెసిఆర్ కు పనితనమే తెలుసు పగతనం తెలియదని అన్నారు. అలాంటి నాయకున్ని మనమందరం గెలిపించుకోవాలని తెలంగాణ యావత్ జాతి గర్వించదగ్గ విషయమని తెలిపారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణను అభివృద్ధి చేసిన కెసిఆర్. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, క్యామ మల్లేష్, ఎంపీపీ కృపేష్, వొంగేటి లక్ష్మారెడ్డి, నోముల కృష్ణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, ఇబ్రహీంపట్నం వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, కౌన్సిలర్లు మంద సుధాకర్, యాచారం రవీందర్, వివిధ మండలాల అధ్యక్షులు, సర్పంచులు ఎంపీటీసీలు జెడ్పిటిసిలు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి ఆపద్బాంధవుడు మాజీ సర్పంచ్ రాజు నాయక్

**-10 వేల రూపాయలు ఆర్థిక సహాయం**



యాచారం – ప్రభాత సూర్యుడు: యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామానికి చెందిన కందుకూరి ప్రవీణ్ కుమార్(చిన్న) చిన్న కుమారుడు కందుకూరి శ్రీవర్ధన్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ రాజునాయక్, ఉపసర్పంచ్ మూడెడ్ల గోవర్ధన్ రెడ్డి శ్రీవర్ధన్ ని ఆసుపత్రిలో పరామర్శించి వారి కుటుంబానికి వైద్య ఖర్చుల నిమిత్తం 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా చూడాలని కోరారు. పూర్తిగా కోలుకొనే వరకు తను అండగా ఉంటానని కుటుంబ సభ్యుల్లో ధైర్యం నింపారు. గ్రామ ప్రజలకు ఎల్లవేళలా తన సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తానని హామీ ఇచ్చారు.

## దుబ్బాకలో మావోయిస్టు పోస్టర్ల కలకలం



సిద్దిపేట – ప్రభాతసూర్యుడు: దుబ్బాకలో మావోయిస్టుల పోస్టర్లు కలకలం రేపాయి. దుబ్బాక– దుంపలపల్లి మధ్య సీపీఐ మావో యిస్టు పార్టీ పేరుతో పిల్లర్‌కు వాల్ పోస్టర్లు గుర్తు తెలియని వ్యక్తులు అంటించారు. ఉమ్మడి కరీం నగర్ జిల్లా బీఆర్ ఎస్ నాయకులని హెచ్చరిస్తూ వాల్ పోస్టర్లు కనిపించాయి. బి ఆర్ ఎస్ నాయకులు, ఇసుక మాఫీయా, భూ కబ్జా లు చేస్తున్నారు. ప్రశ్నించిన వారిపై దాడులు చేసి హత్యలు చేస్తున్నారు. ప్రజల పై బి ఆర్ ఎస్ నాయకులు పెత్తనం చేలాయిస్తున్నారు. బి ఆర్ ఎస్. నాయకులు ఇక నుండి ఇలాంటి చర్యలు మానుకోకపోతే ప్రజల ముందు శిక్షలు తప్పవని మావోయిస్టులు హెచ్చరించారు

## బంగారు నగలు స్వాధీనం

సంగారెడ్డి – ప్రభాత సూర్యుడు: సంగారెడ్డి జిల్లా మొగుడంపల్లి మండలం మాడిగి అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద పోలీసుల తనిఖీలో బంగారం పట్టుపడింది. గురువారం రాత్రి పోలీసులు జరిపిన సోదాల్లో 6,986.30 గ్రాముల 22క్యారెట్ల బంగారు నగలు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు 4కోట్ల 55 లక్షల రూపాయలు ఉంటుందని అంచనా వేస్తున్నార. సరైన పత్రాలు లేకపోవడంతోఅధికారులు సీజ్ చేసారు.

## పద్మారావుకు నిరసన సెగ

సికింద్రాబాద్ – ప్రభాతసూర్యుడు:

సికింద్రాబాద్ నియోజకవర్గం తార్నాక డివిజన్ మానికేశ్వరినగర్ లో పద్మారావుకు వ్యతిరేకంగా బస్తీ వాసులు నిరసనకు దిగారు. శుక్రవారం నాడు మానికేశ్వరి నగర్ లో పద్మారావు ప్రచారం లో భాగంగా పాదయాత్ర నిర్వహించారు. పద్మారావు తమ బస్తీకి కనీస మౌలిక వసతులు కల్పించలేదని బస్తి వాసులు ఆగ్రహం వ్యక్తం చేసారు. బస్తీ వాసులకు హాస్పిటల్ ను కట్టిస్తామన్న హామీని నెరవేర్చలేదని బస్తీ వాసులు మండిపడ్డారు.

### గులాబీ తీర్థం పుచ్చుకున్న మునగాల మండలంలోని మరసకుంట తండ,

# ఈదులవాగు తండ గ్రామానికి చెందిన వడ్డెర కులస్తులు



సూర్యాపేట –ప్రభాతసూర్యుడు:మునగాల మండలంలో ని మరసకుంట తండ, ఈదులవాగు తండ గ్రామానికి చెందిన వడ్డెర కులస్తులకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ .ఈ సందర్భంగా వడ్డెర కులస్తులు మాట్లాడుతూ,సీఎం కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సారధ్యంలో కోదాడ నియోజకవర్గం దినదినాభివృద్ధి చెందుతున్నాయని కనుమరుగు అవుతున్న కుల వృత్తులకు ఊతం ఇస్తుంది బీఆర్ఎస్ ప్రభుత్వం అనీ,రాజకీయాల కోసం మా కులాన్ని కీలు బొమ్మగా వాడుకున్నారు. తప్ప ఏ పార్టీ,ఏ నాయకుడు మా కోసం చేసింది ఏమి లేదు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఇన్ని సంవత్సరాలలో ఆర్థికంగా, రాజ కీయంగా, సామాజికంగా మా కులానికి తగిన గుర్తింపు లేదు.కానీ కేసిఆర్ నాయకత్వంలో మాకు తగిన గుర్తింపు, చేతినిండా పనితో ఆర్థికంగానూ బాగుపడ్డామంటే దానికి కారణం సీఎం కేసీఆర్ గారు అందుకే పేదల సంక్షేమం కోసం పాటు పడుతున్న బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ గారు మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరికీ అండగా ఉంటామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అందజేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సంక్షేమ కోసం పనిచేస్తున్న ప్రభుత్వానికి ప్రజలందరూ మద్దతుగా నిలవాలని తెలిపారు. మీ బిడ్డగా ఆశీర్వదించండి,సేవ చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు.. కేసీఆర్‌తోనే సాధ్యం

- **కేసీఆర్ భరోసా మ్యానిఫెస్టో పేదలకు వరం**
- **కాంగ్రెస్ పార్టీవి పగటి కలలు**
- **ఆలు లేదు చూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్లు కాంగ్రెస్ తీరు**
- **ఎన్నికల ప్రచారంలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి**



నిర్మల్–ప్రభాత సూర్యుడు : ప్రజల అకాంక్షలను అనుగుణంగా సీయం కేసీఆర్ పరిపాలన కోనసాగిస్తున్నారని,ప్రజా, రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు కావాలంటే మరోసారి బీఆర్ఎస్‌ను ఆశీర్వ దించాలని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి, నిర్మల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంద్రకరణ్ రెడ్డి కోరారు. శుక్రవారం నిర్మల్ పట్టణంలోని బంగల్‌పేట్ నుంచి మంత్రి ఇంద్ర కరణ్‌రెడ్డి ఎన్నికలప్రచారానికి శ్రీకారం చుట్టారు. పలు వార్డుల్లో ఇంటింటికి తిరుగుతూ... ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వృద్ధులను, మహిళలను అప్యాయంగా పలుకరిస్తూ... అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు కేసీఆర్ మెనిఫెస్టో ను వివరిస్తూ... మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వది ంచాలని అభ్యర్థించారు.అంతకుముందు ఇంద్రకరణ్ రెడ్డి ప్రచార రథంలో బంగల్ పేట్ కు రాగా బీఆర్ఎస్ శ్రేణులు బైక్ ర్యాలీగా ఆయన వెంట వచ్చారు. డప్పులతో, బ్యాండు మేళంతో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డికి ఘనస్వాగతం పలికారు. మహిళలు హారతులు ఇస్తూ... బొట్టిపెట్టి తమ కాలనీకి ఆహ్వానించారు. అనంతరం మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమానికి సీఎం కేసీఆర్ అహర్నిషలు కృషి చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఉన్న హామీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. కేసీఆర్ భరోసా పేరుతో ప్రవేశపెట్టిన బీఆర్ఎస్ మ్యా నిఫెస్టోకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుందని తెలిపారు.రాష్ట్రంలో 93 లక్షల మంది రేషన్‌కార్డు దారులకు బీమా సౌకర్యం, సన్న బియ్యం, సౌభాగ్య లక్ష్మి కింద రూ.3వేలు భృతి, రూ. 400లకే సిలిండర్, రైతుబంధు, ఆసరా ఫించన్ల పెంపు వంటి పథకాలను ప్రతి ఇంటికెళ్ళి వివరిస్తూ ఓట్లు అడగాలని బీఆర్ఎస్ క్యాడర్ కు పిలుపునిచ్చారు. ఆలు లేదు చూలు లేదు... కొడుకు పేరు సొమలింగయ్య అన్నట్లు కాంగ్రెస్ పార్టీ తీరు ఉందని ఎద్దేవా చేశారు. ఎన్నికలు ముగియక ముందే కాంగ్రెస్ నాయకులు పగటి కలలు కంటున్నారని, ఇప్పుడే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినట్లు, సీయం అయినట్లు భ్రమల్లో ఉన్నారని కాంగ్రెస్ నాయకుల తీరుపై ధ్వజమెత్తారు. రైతుబంధు ఆపాలని కుట్రలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ది చెప్పుతారని వెల్లడించారు. రైతు వ్యతిరేఖ కాంగ్రెస్ పార్టీని అడుగడుగునా నిలదీయాలని కోరారు. కాంగ్రెస్ మెనిపెస్టోను ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు. నిర్మల్ కాంగ్రెస్ స్థానిక అభ్యర్థికి 15 ఏళ్ళుగా నియోజకవర్గం గుర్తుకు రాలేదని, ఇనేళ్ళు ఆయన ఎక్కడ దాక్కున్నారని ప్రశ్నించారు. ఇక బీజేపీ కేవలం మతం ఆధారంగా ఓట్లు దండుకోవాలని చేస్తుందని, ప్రజలు బీజేపీని నమ్మె పరిస్థితి లేదని స్పష్టం చేశారు. మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న మంత్రి బంగల్ పేట్ లోని మహాలక్ష్మి అమ్మవారిని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు.

## ఒక్క నెలలోనే బీజేపీకి ‘అపరిచితుడు’ సినిమా చూపించిన కోమటిరెడ్డి

హైదరాబాద్ – ప్రభాతసూర్యుడు

మస్తు షేడ్స్ ఉన్నయ్ నీలో.. కమల్ హాసన్’ డైలాగ్ బాగా ఫేమస్... ఇప్పుడు సోషల్ మీడియాలో ఈ పొలిటికల్ సర్కిల్‌లో ఈ డైలాగ్‌ను కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వాడుతున్నారు. అంతేకాదు.. ఒక్కనెలలోనే బీజేపీకి ‘అపరిచితుడు’ సినిమా చూపించాడంటూ నేటిజన్స్ పేర్కొంటున్నారు. ఇందుకు ఈ నెలలో జరిగిన పరిణామాలే నిదర్శనమని అంటున్నారు.అక్టోబర్ 5 న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిఒక పెద్ద లేఖను విడుదల చేశారు. ఇందులో తాను ఎట్టి పరిస్థితుల్లోనూ బీజేపీని విడిచిపెట్టేది లేదనిపేర్కొన్నారు. అంతేకాదు.. బీజేపీ ముఖ్య నేతలెవరూ పార్టీని వీడరంటూ అభయంఇచ్చేశారు.అక్టోబర్6న బీజేపీ అధిష్టానం కోమటిరెడ్డికి స్టీరింగ్ కమిటీ చైర్మన్ పదవి ఇచ్చింది. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థంగా నెరవేర్చుతానని, నమ్మకాన్ని నిలబెట్టుకుంటానంటూ ఆ రోజుమీడియా ముఖంగా చెప్పారు.అదేరోజు బీజేపీ నిర్వహించిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్నారు. అక్టోబర్ 16న చౌటుప్పల్‌లో బీజేపీ కార్యాలయాన్ని ప్రారంభించారు.ఇన్ని చెప్పిన రాజగోపాల్ రెడ్డి గతవారం రోజులుగా తనలోని అపరిచితుడిని బయటికి తీశారు. క్రమంగా పార్టీకి దూరంగా ఉంటూ.. ఢిల్లీ కాంగ్రెస్‌కు దగ్గరయ్యారు. విమానం ఎక్కి ఢిల్లీకి వెళ్లి చర్చలు జరిపి వచ్చేశారు. ‘త్వరలో నిర్ణయంతీసుకుంటా’ అంటూ దసరానాడు బాంబు పేల్చాడు. బీజేపీకి రాజీనామా చేస్తున్నట్టు రెండు రోజుల కిందట ప్రకటించారు. అయినా పైకి కనిపించకుండా ఏకంగా రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో పాల్గొని, పార్టీ కార్యాలయాలను ప్రారంభించడం వంటివన్నీ చూస్తుంటే బీజేపీకి ‘అక్టోబర్‌లో అపరిచితుడు’ అనేసినిమా చూపించారంటూ ఎగతాళి చేస్తున్నారు.

## ఖమ్మంలో బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

ఖమ్మం – ప్రభాతసూర్యుడు



శుక్రవారం నాడు ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ 42వ డివిజన్ కార్పొరేటర్ పాకలపాటి విజయ నిర్మల శేషగిరి దంపతులు మాజీ మంత్రి , కాంగ్రెస్ పార్టీ ఖమ్మం అసెంబ్లీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యసీ బాలసాని లక్ష్మి నారాయణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, ఖమ్మం నగర అధ్యక్షుడు పీసీసీ సభ్యులు మహమ్మద్ జావేద్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు.

## కాంగ్రెస్ లో చేరికలు

మేడ్చల్ - ప్రభాతసూర్యుడు

మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మల్లారెడ్డిని మళ్ళీ పాలు అమ్ముకునేటట్లు చేయాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ కోరారు. బోడుప్పల్ లో తెలంగాణ ఉద్యమకారుడు నత్తి మైసయ్యతో పాటు బి.ఆర్.ఎస్ కు చెందిన సుమారు 200 మంది కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన ఉద్యమకారులను మరిచిన చరిత్ర కేసీఆర్ ది అని, గత 23 సంవత్సరాలుగా బి ఆర్ ఎస్ పార్టీకి సేవలందించిన నత్తి మైసయ్యను కాంగ్రెస్ పార్టీ సాదరంగా ఆహ్వానిస్తోందన్నారు. స్థానిక ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తనను గెలిపించాలని వజ్రేష్ యాదవ్ కోరారు.

## మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డికి నిరసన సెగలు

**- ఎక్కడికక్కడ ఎమ్మెల్యేని అడ్డుకుంటున్న స్థానికులు**

మెదక్ -ప్రభాతసూర్యుడు

మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డికి నిరసన సెగలు తప్పడం లేదు. ఎన్నికల ప్రచారంలో ఆమెను స్థానికులు ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారు. శుక్రవారం నాడు పాపన్నపేట మండలం డాక్య తండా,రాజ్య తాండలలో ఎమ్మెల్యేను అడ్డుకున్నారు. ఎన్నికల ప్రచారం సమయంలోనే మేము గుర్తుకు వస్తామా అంటూ నిలదీసారు. తండాల అభివృద్ధికి ఎందుకు నిధులు కేటాయించడం లేదని మండిపడ్డారు. హవెలి ఘనపూర్ మండలం గంగాపూర్ లోనూ ఎమ్మెల్యే కు చేదు అనుభవం ఎదురయింది. ఇటీవల మిర్జాపల్లిలోనూ పద్మను అడ్డుకున్నారు. స్థానికుల నిలదీతతో జవాబుఇవ్వలేక ఆమె వెనక్కి వెళ్లిపోయారు.



Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215